వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 204
బుధవారం | 14 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

సీపీని కలిసిన గంట రవికుమార్

శాలువాతో ఘనంగా సన్మానం

8లో

మండ మెలిగిన సంబురం

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా నిర్వహించే క్రతువుల్లో మరో ప్రధాన ఘట్టానికి శ్రీకారం చుట్టారు. గత వారమే గుడిమెలిగే పండుగతో మేడారం మహాజాతరకు అంకురార్పణ జరుగగా.. బుధవారం ఉదయం మండమెలిగే పండగ నిర్వహించారు. మాఘశుద్ధ పంచమి సందర్భంగా నిర్వహించిన ఈ మండమెలిగే పండుగతో మేడారం జాతర ప్రారంభమైనట్టేనని భావిస్తుంటారు. ఈ సందర్భంగా మేడారంలో సమ్మక్క తల్లి, కన్నెపల్లిలో సారలమ్మ, పూనుగొండ్లలో పగిడిద్దరాజు, కొండాయిలో గోవిందరాజుల ఆలయాల్లో ఆదివాసీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండమెలిగే పండుగలో భాగంగానే మేడారం పొలిమేరల్లో, ఊరు చుట్టూ మామిడి, తునికి ఆకులతో పూజారులు దిష్టి తోరణాలు కట్టారు. ఊరు చుట్టూ చలిగంజి, అంబలితో కట్టు పాశారు. ఆ తరువాత సమ్మక్క, సారలమ్మకు సంబంధించిన పూజా సామగ్రిని మేడారం గద్దెలపైకి తీసుకొచ్చి పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమలతో పూజలు చేసి కొత్త వస్త్రాలతో గద్దెలను అంకరించారు. మండమెలిగే పండుగ నుంచి సరిగ్గా వారం రోజులకు మాఘశుద్ధ పౌర్ణమి నుంచి మేడారం మహాజాతర ప్రారంభం కానుంది.

- వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

మేడారం మహా జాతర ప్రధాన ఘట్టానికి శ్రీకారం

సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు ప్రత్యేక పూజలు

దిష్టి తోరణాలు కట్టిన పూజారులు

కొత్త వస్త్రాలతో గద్దెల అలంకరణ

8 లో..

ఘనంగా వసంత పంచమి వేడుకలు

8లో

క్రీడాకారులకు అండగా ఉంటా

నాలుగేళ్లుగా కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్ నిర్వహణ

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

8లో

ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

భక్తి శ్రద్ధలతో పాల్గొన్న స్థానికులు, ప్రజా ప్రతినిధులు

మండ మెలిగిన.. సంబురం

మేడారం మహా జాతర ప్రధాన ఘట్టానికి శ్రీకారం

సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు

దిష్టి తోరణాలు కట్టిన పూజారులు

కొత్త వస్త్రాలతో గద్దెల అలంకరణ

వరంగల్ వాయిస్, వరంగల్ : విగ్రహాలు లేని విశిష్టమైన జాతర మేడారం. అడవి తల్లి బిడ్డలకు పట్టం కట్టి ప్రకృతిని పూజించడమే మేడారం జాతర ప్రత్యేకం. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో మండమెలిగెతో మరో ప్రధాన ఘట్టానికి బుధవారం శ్రీకారం చుట్టారు. మండమెలిగె పండుగలో భాగంగానే మేడారం పొలిమేరల్లో మామిడి, తునికి ఆకులతో పూజారులు దిష్టి తోరణాలు కట్టారు. ఊరు చుట్టూ తోరణాలు కట్టడంతో ఎలాంటి దుష్ట శక్తులు దరిచేరవని ఇక్కడి పూజారులు, భక్తుల విశ్వాసం. రాత్రి ఊరు చుట్టూ చలిగంజి, అంబలితో కట్టు పోస్తారు. ఆ తరువాత సమ్మక్క, సారలమ్మకు సంబంధించిన పూజా సామగ్రిని మేడారం గద్దెలపైకి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పసుపు, కుంకుమలతో పూజలు చేసి కొత్త వస్త్రాలతో గద్దెలను అలంకరిస్తారు. పూజారులు అక్కడే చలపయ్య మొక్కులు సమర్పిస్తారు.

భక్తులను అనుమతించరు..

చలపయ్య మొక్కులు సమర్పించిన తరువాత పూజారులంతా అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పిస్తారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం జాగారాలు కూడా చేపడుతారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు అమ్మవారి గద్దెల వద్దకు భక్తులు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారు. మండెమెలిగె పండుగతో జాతర ప్రారంభమైనట్టేనని భావిస్తారు. పుట్టమట్టితో అలికి ముగ్గులు కూడా వేస్తారు. సమ్మక్క%--%సారలమ్మ ఆయుధాలు, గజ్జెలు, కత్తులు, కుంకుమ భరిణెలు, ఇతర పూజా సామగ్రిని శుద్ధి చేస్తారు. అనంతరం మేడారంలోని సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుంచి డప్పుచప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ పసుపు, కుంకుమలతో మేడారం చుట్టూ ఊరేగింపు నిర్వహిస్తారు. అక్కడి నుంచి సమ్మక్క గుడికి వెళ్లి గిరిజన ఆడపడుచులు పూజలు చేస్తారు. ఆ తరువాత గ్రామ బొడ్రాయికి శుద్ధ జలంతో అభిషేకాలు చేస్తారు.

చీర, సారె అందజేత..

మండమెలిగె పండుగను పురస్కరించుకొని బుధవారం ఆదివాసి పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో తల్లులకు చీర, సారె, పసుపు, కుంకుమ అందజేయనున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే బుధవారం ఫిబ్రవరి 21న సారలమ్మ, 22న సమ్మక్క గద్దెలకు చేరుకుంటారని సిద్ధబోయిన జగ్గారావు తెలిపారు. అదే విధంగా 23న మొక్కులు అప్పజెప్పుకోవడం, 24న తిరిగి వన ప్రవేశం ఉంటుందన్నారు.

కోటిన్నర భక్తులు..

ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే మేడారం మహా జాతరకు కోటిన్నరకు పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దష్టిలోపెట్టుకొని ఇప్పటికే పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్ర సీతక్క మేడారంలోనే తిష్ఠ వేసి జాతర పనులను పర్యవేక్షిస్తున్నారు. తాగునీరు, మరుగుదొడ్లులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.105 కోట్లను కేటాయించిన నేపథ్యంలో పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జాతరలో గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చర్యలు చేపడుతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రూట్ మ్యాప్ ని సిద్ధం చేయడంతో పాటు, జాతరకు వచ్చే భక్తుల సంఖ్యను బట్టి అందుకు తగిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. మరోవైపు మేడారం వెళ్లేందుకు ప్రత్యేక బస్సుల ద్వారా 40 లక్షలమంది భక్తులను తీసుకురావడం లక్ష్యంగా రవాణా శాఖ పనిచేస్తోంది. జాతరకు వారం ముందు నుండే మేడారంలో భక్తుల కోసం 24 గంటల వైద్య సదుపాయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అందుబాటులోకి తీసుకురానుంది.

జంపన్న వాగుకు లక్నవరం నీరు..

కోటి మందికి పైగా తరలి వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు వీలుగా జంపన్న వాగును నీటితో నింపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మంగళవారం రాత్రి లక్నవరం జలాశయం నుంచి నీటిని విడుదల చేశారు. రెండు, మూడు రోజుల్లో ఈ నీరు జంపన్న వాగుకు చేరుకోనుంది.

వన దేవతల జాతరకు రండి..

గుత్త సుఖేందర్ రెడ్డిని ఆహ్వానించిన సీతక్క

తెలంగాణ కుంభమేళ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు హాజరు కావాల్సిందిగా శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డిని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆహ్వానించారు. బుధవారం హైదరాబాద్ లో శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి ఇంటికి వెళ్ళి మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతల ఆహ్వాన పత్రికతో పాటు మెమెంటో అందించారు.

ఘనంగా ఎదురు పిల్లనిచ్చే పండుగ

గట్టమ్మ ఆలయంలో నిర్వహణ

వరంగల్ వాయిస్, ములుగు : సమ్మక్క, సారలమ్మలంటే ముందే మొక్కులు చెల్లించుకునే గట్టమ్మ ఆలయంలో బుధవారం ఎదురు పిల్లనిచ్చే పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివాసి నాకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలక్క జాతరకు వచ్చే భక్తులు ముందుగా ఘట్టమ్మ దేవాలయం సందర్శిస్తారన్నారు. లక్ష్మీదేవరతో పూజారులు భక్తిశ్రద్ధలతో ఇందులో పాల్గొంటారన్నారు. గట్టమ్మ పూజారులు బోనాలు ఎత్తుకొని ఘట్టమ్మ దేవర చుట్టూ ప్రదక్షిణలు చేస్తారని, డోలు భాజాలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు.

ఇంటింటికీ విద్యుత్ అధికారులు

పర్యవేక్షించిన టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి స్కీం కింద అర్హులను ఎంపిక చేసేందుకు బుధవారం నగరంలోని 27 డివిజన్ లో ఏజే మిల్స్ విద్యుత్ అధికారులు ఇంటింటికీ తిరుగుతూ వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేశారు. ఈ కార్యక్రమాన్ని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా దంపతులు ఆరు గ్యారంటీ పథకాలు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రతి అర్హునికి అందేలా చర్యలు చేపడుతున్నారన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారందరికీ 200 యూనిట్ల లోపు విద్యుత్ మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరు విద్యుత్ అధికారులకు తగిన సమాచారం అందించి ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద, మారి మోహన్, విద్యుత్ అధికారులు రామగిరి శ్రీనివాసచారి, ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వరంగల్ వాయిస్, హనుమకొండ : పరకాల నియోజకవర్గం గుండెప్పాడులో ఎంపి ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా వరంగల్ కి విమానాశ్రయం, అదేవిధంగా ఇతర అభివృద్ధి పనులు పూర్తవుతాయని కాబట్టి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో ముందుకు వెళ్లేలా ఎంపీ అభ్యర్థిని గెలిపించి మరోసారి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని డాక్టర్ పెరుమళ్ళ రామకృష్ణ కోరారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

వరంగల్ వాయిస్, హనుమకొండ : నగరంలోని కేయూసీ పెగడపల్లి డబ్బాల క్రాస్ వద్ద శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం వసంత పంచమీ సందర్భంగా శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ స్థల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 21 అడుగుల హనుమాన్ రాతి విగ్రహా ప్రతిష్ఠాపనకు భూమి పూజ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, 2వ డివిజన్ కార్పొరేటర్ రవినాయక్ లు హాజరయ్యారు. 21 అడుగుల హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠానకు పలువురు తమ వంతు విరాళం అందజేస్తామని మాట ఇచ్చారు. విగ్రహా ప్రతిష్ఠాపన విజయవంతం చేసేందుకు కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ స్థల పరిరక్షణ సమితి సభ్యులు, కట్ల శ్రీనివాస్, బీజేపీ నాయకుడు చాడ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు నరేడ్ల శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు నల్ల సత్యనారాయణ, పలువురు బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

యువ నాయకుడికి మార్కెట్ కమిటీ చైర్మన్ అవకాశం ఇవ్వాలి

వరంగల్ వాయిస్, డోర్నకల్: మానుకోట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని యువకుడు, యువ నాయకుడు దాసరి నాని యాదవ్ కాంగ్రెస్ అధినాయకులు, ఎమ్మెల్యే, విప్ రాంచంద్రు నాయక్, జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డిలను కోరుతున్నారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ నాయకుల ఒత్తిళ్లు తట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తు అభ్యర్దుల గెలుపు కష్టపడ్డ తనలాంటి యువకుడిని ప్రోత్సహించి బాధ్యతలు అప్పగించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజాసేవ ప్రజల్లోకి తీసుకెళ్లి సంక్షేమమే తమ ప్రధాన అజెండా అని అందరికి వివరించి, వినిపించి కాంగ్రెస్ కే జై అనే విధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు అయినా ఎంతో చురుగ్గా పాల్గొంటూ పార్టీ నుంచి ఒక రూపాయి ఆశించకుండా సొంత ఖర్చులతో పార్టీ గెలుపు కోసం కృషి చేశానని వివరిస్తు విద్యావంతుడైన, సాదాసీదా రైతు బిడ్డగా పార్టీకి చేస్తున్న సేవను గుర్తించి మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరతున్నానని పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

ఆర్డీఎఫ్ విద్యార్థులకు పతకాలు

DF ROLLAKAL SCHOOL
infor
rdf
WELCOME

వరంగల్ వాయిస్, పర్వతగిరి : ఆర్డీఎఫ్ రోళ్ల కల్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఈనెల 11న వైజాగ్ లో జరిగిన శాటోకాన్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్-2024లో పాల్గొని అందులో 3గోల్డ్ మెడల్, 4 సిల్వర్, 1బ్రౌన్జ్ మెడల్ సాధించారు. అంతే కాకుండా ఏ.అభినవ్, జే.వివేకులు ఏప్రిల్ 26న దుబాయిలో జరిగే ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం భాషబోయిన రాములు వారిని అభినందిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అదనపు స్కిల్స్ కూడా అవసరం కాబట్టి, ఆర్డీఎఫ్ స్కూల్స్ లో ఇలాంటి అదనపు స్కిల్స్ కు కూడా ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి అవకాశాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కరాటే పీఈటి బి.రమేష్, అసిస్టెంట్ హెచ్.ఎం ఈ.రమేష్, ప్రైమరీ ఇంచార్జి జే.బాలరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే విజయం తథ్యం

చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్

వరంగల్ వాయిస్, హనుమకొండ : విద్యార్థులు లక్ష్య సాధన దిశగా కృషి చేస్తే విజయం తథ్యమని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సౌరం ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం జులైవాడ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం, రాబోయే పరీక్షలు సన్నద్ధతపై అవగాహన సదస్సు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు ఎల్ రమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ పిల్లలకు మొదటి గురువు తల్లి, రెండవ గురువు తండ్రి అని తర్వాత విద్యా సంస్థలో పనిచేసే అధ్యాపకులేనని అన్నారు. అధ్యాపకులు చెప్పే ప్రతి పాఠాన్ని శ్రద్ధగా విని లక్ష్య సాధనకు కృషి చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని, ఇష్టపడి చదివితే విజయం వెతుక్కుంటూ వస్తుందన్నారు. భవిష్యత్ లో ఎదగాలంటే విద్యార్థి దశ ప్రధానమని, ఆ దశలో ప్రతి విద్యార్థికి స్వేచ్ఛ ఉంటుందని, అయితే ఆ స్వేచ్ఛ ఇతరులకు ఆటంకంగా ఉండకూడదని, ఉన్నతమైన భావాలతో ఆశయాలతో ఎదగాలని, ప్రయోజకులు కావాలని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమాజ హితం కోరే వారిగా ఉండాలన్నారు. నేర్చుకోవాలి, తెలుసుకోవాలి అనే తపన నిరంతరం కొనసాగాలని, అప్పుడే విజయం వరిస్తుందని అన్నారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, సఖి వన్‌స్టాప్ కేంద్రం లీగల్ అడ్వైజర్ శ్రీదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వర్ణలత, కేస్ వర్కర్ వినీల, వార్డెన్ జ్యోతి పాల్గొన్నారు.

సీఐ సంతోష్ కుమార్‌ను కలిసిన బీజేపీ నాయకులు

వరంగల్ వాయిస్, ఆత్మకూర్ : ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్ ను బుధవారం బీజేపీ మండల నాయకులు. మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కలిసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం నియోజవర్గం కోకన్వీనర్ ఊగ సాయికృష్ణ, మండల కార్యదర్శులు రవ్వ శివప్రసాద్, భయ్యా పైడి, ఎంపీటీసీ భయ్యా రమారాజు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి రాజు గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, సోషల్ మీడియా మండల బలబద్ర దినేష్, వేముల సాయిరెడ్డి, బూత్ అధ్యక్షులు భయ్యా మాలగం, బలబద్ర సాయిరాం పాల్గొన్నారు.

గండ్ర జ్యోతికి ఘన స్వాగతం

వరంగల్ వాయిస్, రేగొండ : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి 26 రోజులు పాదయాత్ర చేసి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో రేగొండ మీదుగా వెళుతున్న భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి బుధవారం రేగొండ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, మహిళ అధ్యక్షురాలు ఘన స్వాగతం పలికారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి కలియుగ శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి 26రోజుల పాదయాత్ర ద్వారా చేరుకొని దర్శనం అనంతరం పాదయాత్రలో పాల్గొన్న భక్తులతో పాటు గండ్ర జ్యోతి రేగొండ మండల కేంద్రానికి చేరుకొనడంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, మహిళా అధ్యక్షురాలు కేసీ రెడ్డి సబిత ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎదురెళ్లి ఘనంగా స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు వార్డు సభ్యులు కొడపాక మొగిలి, మండల యూత్ నాయకులు ఎడ్ల అనూష రెడ్డి, గోగుల చంద్రాకర్ రెడ్డి, తాళ్లపల్లి చింటూ గౌడ్, పలు గ్రామాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిద్దాం

ప్రొఫెసర్ శంకర్ నారాయణ

వరంగల్ వాయిస్, కేయూ : అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే, నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శంకర నారాయణ పిలుపునిచ్చారు. ఎన్ఈపీకి వ్యతిరేకంగా కాకతీయ యూనివర్సిటీలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకర్ నారాయణ మాట్లాడుతూ విద్యా కాషాయీకరణ, విద్యా ప్రైవేటీకరణ కోసమే నూతన విద్యా విధానాన్ని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం-2020 సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 తీసుకొచ్చారని విమర్శించారు. విద్యా కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందని అన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం వల్ల దాదాపు 90 శాతం విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వానికి బదులు హిందుత్వ రాజ్యాన్ని స్థాపించడానికి బాటలు వేస్తున్నారని ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జి రెహమాన్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో ప్రైవేటు విశ్వవిద్యాలయలను, విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతిస్తారని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ మేధోమథనానికి కేంద్రాలైన యూనివర్సిటీ విద్యార్థులు ఎన్ఈపీకి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీలో అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని, కబ్జాకు గురైన భూములను కాపాడుకోవడానికి, ఏఐఎస్ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కాసరబోయిన రవితేజ, నాయకులు రాజు, కుషాల్ పాల్గొన్నారు.

AISF
AISF KAKATIYA

రైతులపై ప్రభుత్వ దాడి హేయమైన చర్య

16న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలి

వరంగల్ వాయిస్, హనుమకొండ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ మతతత్వ కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల 16వ తేదీన కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐసీటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూ, ఏఐకేఎఫ్, సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండలోని వెయ్యి స్తంభాల గుడి నుంచి హనుమకొండ చౌరస్తా పబ్లిక్ గార్డెన్ నక్కలగుట్ట అదాలత్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని, రైతు చట్టాలను వెనక్కి తీసుకోవాలని, కార్మిక కోడ్ లను రద్దు చేయాలని, సమ్మెను జయప్రదం చేయాలని దారి పొడవునా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాములు అధ్యక్షతన వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, సీపీఎం జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జక్కుల రాజుగౌడ్, ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి హంసారెడ్డి, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి ఎమ్మెస్ రావు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పది సంవత్సరాల పరిపాలనలో పారిశ్రామిక రైతాంగ అభివృద్ధి కుంటుబడిందని, కార్పొరేట్ అనుకూల నిర్ణయాలను రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి దేశాభివృద్ధిని వెనక్కి నెట్టారని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చి కార్మికులను మరోసారి బానిసత్వంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర వ్యవసాయ కార్మికులకు 200 పని దినాలు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి మంగళవారం వెళ్లిన రైతుల మీద లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగంతో దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రధాని భారత రైతాంగానికి కార్మికులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా హనుమకొండ జిల్లాలోని పరిశ్రమల్లో కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య, జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి, పుల్ల అశోక్, వేల్పుల సారంగపాణి, బొల్లారం సంపత్, ఏఐటీయూసీ నాయకులు డి.రామ్మూర్తి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి సాంబయ్య, మంద సంపత్, గొడుగు వెంకట్, రాజేష్, కొమురెల్లి వెంకటేష్, యాకయ్యలతో పాటు కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేశంలో కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయం

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్

వరంగల్ వాయిస్, వరంగల్ : కాంగ్రెస్ పార్టీ కాళ్లు పైకి పెట్టి తలకిందికి పెట్టి తపస్సు చేసిన భారతదేశంలో అధికారంలోకి రావడం ఒక కలగానే మిగిలిపోతుందని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ అన్నారు. ఇండియా కూటమి భారతదేశంలో నిలబడగలదా బెంగాల్ రాష్ట్రంలో ఒంటరి పోరెనన్న మమతా బెనర్జీ, కేరళ రాష్ట్రంలోను కాంగ్రెస్ అగ్ర నేతలకు ఎదురుదెబ్బలు, భారతదేశంలో కాంగ్రెస్ పరిస్థితి చూసి పార్టీ మారుతున్న బడా నేతలు, పంజాబ్ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పొత్తును నిరాకరించిన అమ్ ఆద్మీ పార్టీ, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో బలహీన పడుతున్న ఆర్ఎల్ డీ, ఇండియా కూటమిలోని ప్రధాన నేతలకు కేసుల కష్టాలు, మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన హేమంత్ సోరేన్ లతో కాంగ్రెస్ నిండా మునిగి పోతుందని ఎద్దేవా చేశారు. మోడీ మానియాతో ఊగిపోతున్న భారతదేశం ఇలాంటి పరిస్థితులలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని, ఎన్డీఏ కూటమిని ఇండియా కూటమి ఏమి చేయగలదో చెప్పాలన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త భారతదేశ సైనికుల్లా శక్తి వంచన లేకుండా పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

గండ్ర జ్యోతికి ఆత్మీయ సన్మానం

శాలువాతో సత్కరిస్తున్న కొడారి రమేష్ యాదవ్

వరంగల్ వాయిస్, తిరుపతి : భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్ల పాపలతో కలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దైవసంకల్పంతో భూపాలపల్లి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్లి ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామి సన్నిధికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం అక్కడికి వెళ్లిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ గండ్ర జ్యోతిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముడుపు రవీందర్, నాయకులు గాజుల శ్రీనివాస్, పసరగొండ లక్ష్మయ్య, పసరగొండ స్వామి, ఇండిగ నర్సింగారావు, గాజుల శంకరయ్య, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రెడ్డి

వరంగల్ వాయిస్, హనుమకొండ : జనగామ డివిజనల్ ఏసీపీ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హనుమకొండ డివిజనల్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన దేవేందర్ రెడ్డి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు.

నిత్య ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి

POLICE
జాతీయ రహదారి రోడ్ భద్రత వారోత్సవాలు

వరంగల్ వాయిస్, మరిపెడ : నేటి ఆధునిక సమాజంలో జరిగే నిత్య ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మరిపెడ ఎస్సై షేక్ తహెర్ బాబా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరిపెడ పట్టణంలో బుధవారం ఎస్సై తహెర్ బాబా ఆధ్వర్యంలో స్థానిక యువతతో రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి కార్గిల్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు నియమాలు అనుసరిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల తరుపున అభినందనలు తెలుపుతూ గులాబీ పువ్వులు, స్వీట్స్ ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ తహెర్ బాబా, సీరోల్ విజయ్ కీమార్, చిన్న గూడూరు ఎస్సై ఝాన్సీలు, పీఎస్ సిబ్బంది, మరిపెడ యూత్ పాల్గొన్నారు.

పలువురు అధికారులు బాధ్యతల స్వీకరణ

MARIPEDA CIRCLE

వరంగల్ వాయిస్, మరిపెడ : మండలంలోని పలువురు అధికారులు బదిలీలు కావడంతో నూతనంగా పలువురు అధికారులు బుధవారం వారి కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. మరిపెడ సీఐ రాజు బదిలీ కావడంతో నూతన సీఐగా వరంగల్ లో విధులు నిర్వహిస్తున్న హతి రామ్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. చిన్నగూడూరు మండల ఎస్సైగా ఝాన్సీ బాధ్యతలు స్వీకరించారు. మరిపెడ ఎంపీడీఓగా విధులు నిర్వహించిన ధన్ సింగ్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాకు బదిలీ కాగా మరిపెడ ఎంపీడీఓగా రేవతి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవోగా రేవతి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు కార్యాలయ సిబ్బంది బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

వరంగల్ వాయిస్, హనుమకొండ : జిల్లా విద్యార్థుల సమస్యలపైన ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ బుధవారం హనుమకొండ జిల్లా డీఈఓ డా.అబ్దుల్ హైకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఇయర్ ఎండింగ్ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యం రక్తం తాగుతున్నారని మండిపడ్డారు. ఫీజులు కట్టలేదని ఎండలో నిలబెడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న ప్రవేట్ విద్యాసంస్థలు ఆ ఉత్తర్వులను పెడచెవిన పెట్టి ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, అని అధిక ఫీజులతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారని దుయ్యబట్టారు. టెట్ క్వాలిఫై కానీ టీచర్లతో టీచింగ్ చేయిస్తున్నారు. వ్యాలిడిటీ అయిపోయినటువంటి స్కూల్ బస్సులు నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారని తెలిపారు. 2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తే ఆ జీవోను అమల్లోకి తెస్తలేరని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తేవాలని కోరారు. అధిక ఫీజులపై ఒక ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ వారం రోజుల్లో స్కూళ్లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి, కుమార్ ముదిరాజ్, భోగం సంధ్య, ముచ్చర్ల మల్లేష్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ అర్బన్ అధికార ప్రతినిధిగా ఫణికుమార్

వరంగల్ వాయిస్, హనుమకొండ : బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కు చెందిన మేము సైతం సేవా సమితి అధ్యక్షుడు నామవరం ఫణికుమార్ ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ వరంగల్ అర్బన్ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ నియామకాన్ని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ అధ్యక్షుడు అప్పరాజు రాజు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ సంఘానికి పూర్తిస్థాయిలో తన సహకారాన్ని అందిస్తారని అప్పరాజు రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వారు అన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సలహాదారు డా తాళ్ల రవి, రాష్ట్ర కార్యదర్శి వడ్లకొండ వేణుగోపాల్, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ, అర్బన్ ప్రధాన కార్యదర్శి డా.రాజేంద్రప్రసాద్ లకు ఫణి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పదోన్నతిపై వెళ్తున్న మేనేజర్‌కు సన్మానం

వరంగల్ వాయిస్, మరిపెడ : మరిపెడ మున్సిపాలిటీ లో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ మేనేజర్ మురళి కృష్ణ మంచిర్యాల జిల్లాలోని క్యైతాన్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. బుధవారం బదిలీపై వెళ్తున్న మురళి కృష్ణకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. వార్డు ఆఫీసర్లు, ఏకలవ్య, యాకుబ్ పాషా, యాకయ్య, రాధిక, వివిధ వార్డు ఆఫీసర్లు ఉన్నారు.

వైభవంగా వసంత పంచమి వేడుకలు

వరంగల్ వాయిస్, వరంగల్ : శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల వరంగల్ కళాశాల సెమినార్ హాల్ లో బుధవారం వైభవంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సోనబోయిన సతీష్, సరస్వతి అమ్మవారికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వల చేయడం జరిగింది. అదేవిధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్షరాభ్యాసం, విద్యారంభం, అక్షరారంభం అనేది ఒక సాంప్రదాయమైన కార్యక్రమం, ఆచారం. ఈ కార్యక్రమం జరిపిన నాటి నుంచి పిల్లలు అక్షరాలు దిద్దడం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని సాధారణంగా ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పంచమి నాడు వచ్చే వసంతపంచమి నాడు జరుపుకుంటారు. ఈ పూజా కార్యక్రమంలో పిల్లలకు విద్యాదీక్ష ఇవ్వబడుతుంది, తద్వారా పిల్లవాడు అధికారిక విద్యను పొందేందుకు సిద్ధంగా తయారవుతాడు. ఈ ఆచారంలో సరస్వతీ దేవి పూజ చేస్తారు. సరస్వతీమాత గొప్పతనాన్ని తెలియజేస్తూ చదువుల తల్లి గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా సరస్వతీదేవి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆకాంక్షించారు. వేద పండితుడు పరాశరం జయకృష్ణ విద్యార్థులకు వేదమంత్రాలతో అందరికీ ఆశీర్వచనం అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పరాశరం రంగాచార్యులు, మేకల లింగమూర్తి , పరాశరం జయకృష్ణ , శెట్టి దేవరాజు, యెగ్గడి సుస్మిత, అనధ్యాపకులు పి.రాజు, సీహెచ్ లింగయ్య, పి వనమ్మ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అమర జవాన్లకు ఘన నివాళి

వరంగల్ వాయిస్, వరంగల్ : స్థానిక లాల్ బహదూర్ కళాశాలలో ఎన్సీసీ ఆర్మీ ఎనిమిదో బెటాలియన్, పదో బెటాలియన్ ఆధ్వర్యంలో ఫుల్వామాలో ఉగ్రవాదుల దాడిలో అమరులైన కాశ్మీర్ లోని కేంద్ర పారా మిలిటరీ జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు పాల్గొని మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రాణాలు త్యాగం చేసిన సీఆర్పీఎఫ్ జవాన్ల త్యాగాలను గుర్తు చేశారు. ఎన్సీసీ క్యాడేట్స్ అమర జవాన్ల గుర్తులను ముగ్గుల రూపకంగా వేసి అందరిని ఆకర్షించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, వి.మధుకర్ రావు, సుధాకర్ ఎన్సీసీ క్యాడేట్స్, ఓం శ్రీ, ఇందిరా, సుప్రియ, విష్ణు, ఉషి, సోను, వినీత ,చందన, అంజలి, భరత్, ధనుష్ క్యాడేట్స్ పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తు చేసుకోండి

FOUNDATION

వరంగల్ వాయిస్, వరంగల్ : ప్రతి ఏటా అనాథ, దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఇస్తున్న విద్యా ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలను ఈ ఏడు ఏప్రిల్ లో జరగబోయే ఫౌండేషన్ దశమ వార్షికోత్సవం సందర్భంగా ఇస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు బిల్లా మహేందర్ తెలిపారు. బుధవారం వడ్డెపల్లిలోని సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం 2022-23లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక ప్రతిభ కనబర్చిన పది మంది అనాథ, పది మంది దివ్యాంగ విద్యార్థులకు 'విద్యా ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డ్ తో పాటుగా జ్ఞాపిక, ప్రసంసా పత్రం, ఒక్కొక్కరికి రూ.1016ల నగదు బహుమతిని అందజేస్తామని, పూర్వపు వరంగల్ జిల్లాలోని విద్యార్థులు ఈ అవార్డుకు అర్హులని పేర్కొన్నారు. వచ్చే నెల మార్చి 20 వరకు ఫౌండేషన్ కు వారి మెమోలు అందజేయాలని వివరాలకు ఫోను నంబర్ 9177604430 ను సంప్రదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి, కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు కొక్కుల కృష్ణ, మహ్మద్ రఫి, రాపాక సోమయ్య, గజవెల్లి విష్ణుమూర్తి, మద్దల అనిత, ఎం.శ్రీనివాసు, రాజారపు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

16న భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

రైతు సంఘాల నాయకుల ధర్నా

సంయుక్త కిసాన్ మోర్చా
SKM
వరంగల్ జిల్లా

వరంగల్ వాయిస్, వరంగల్ : ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమ సమయంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ నిన్న ఢిల్లీకి బయలుదేరిన రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగించడం, సైనికులతో రైతులపై దాడి అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో రైతు సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. వేలాది మంది రైతాంగం ఢిల్లీలో బహిరంగ సభ ద్వారా తమ డిమాండ్లను మరొకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తే మోడీ ప్రభుత్వం పోలీసుల ద్వారా అణచివేతకు పూనుకున్నదని వారు విమర్శించారు. ఢిల్లీ, పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో రైతులకు ఆహారం మంచినీరు సరఫరా అందకుండా రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని వారన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ రైతుల ప్రయోజనాల కోసం చేసిన సిఫార్సులను అమలు చేయకుండా ఆయనకు భారతరత్న ప్రకటించడం తన పార్టీ ప్రయోజనాల కోసమేనని వారన్నారు. కనీస మద్దతు హక్కు, చట్టం రుణ విమోచన చట్టం లాంటి మొదలగు డిమాండ్లతో పాటు కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా రైతు ఉద్యమకారులపై వాహనాలతో దాడి చేసి ఎనిమిది మందిని హత్య చేసిన ఘటనపై న్యాయ విచారణ జరిపించి దోషులు శిక్షించాలని కోరితే ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మోడీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతుల జీవితాలను బడా కార్పొరేట్లు అంబానీ, ఆదానీలకు తాకట్టు పెట్టిందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ నిర్బంధ విధానానికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ ఈనెల 16న భారత్ బందుకు పిలుపునిచ్చిందని, జిల్లాలో ఈ పిలుపును జయప్రదం చేయాలని రైతు కార్మిక ఇతర ప్రజా సంఘాల రాజకీయ పార్టీలను కోరారు. ఈ బంద్ కు వ్యాపార, వాణిజ్య సంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కేఎం నాయకులు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్, వీరగోని శంకరయ్య, ఎండీ ఇస్మాయిల్, సూదమల్ల భాస్కర్, నర్రా ప్రతాప్, ఎలకంటి రాజేందర్, ఓదెల రాజయ్య, సింగతి మల్లికార్జున్, ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈగ మల్లేశం పుట్టినరోజు వేడుకలు

వరంగల్ వాయిస్, హనుమకొండ : అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల బోర్డ్ పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పుట్టిన రోజు సందర్భంగా వేదపండితుల ఆశీర్వచనం అనంతరం మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కుడా మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సుందర్ రాజు యాదవ్ లు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరపాటి సుదర్శన్, దుస్స శివశంకర్, గొట్టిముక్కల మధు, మాడిశెట్టి శివశంకర్, బేతి అశోక్, వైద్యం రాజగోపాల్, బచ్చు ఆనందం, చిప్పా వెంకటేశ్వర్లు, వడిచేర్ల భాస్కర్, బిట్ల సమ్మయ్య, బిట్ల రవీందర్, పలు పార్టీల రాజకీయ నాయకులు, పద్మశాలి కుల ప్రముఖులు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ వాయిస్,హనుమకొండ: అంబేద్కర్ సర్కిల్ బుద్ధ విహార్ వద్ద భారతీయ బౌద్ధ మహసభ రాష్ట్ర కమిటీ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ హనుమకొండ జిల్లా బీఎస్ఐ అధ్యక్షుడు పి.కృష్ణస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ముందుగా బుద్ధుడికి పూలు సమర్పించుకొని బుద్ధ వందనం చేసిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా బీఎస్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క సుదర్శన్, అదే విధంగా రిటైర్డ్ డీఎస్పీ దామర నర్సయ్య, బీఎస్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మల్ల అంబేద్కర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, అదేవిధంగా బీఎస్ఐ నాయకులు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకేశ్వర్ కుమారస్వామి, పి.సాంబయ్య పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ గావించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం తొలి ఏకైక దళిత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి అశోక్, బీఎస్పీ నాయకులు సారయ్య, బీఎస్ఐ నాయకులు విశ్వేశ్వర్, ఆర్టీసీ నరసయ్య, సదానందం, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి శత ఘటాభిషేకం

వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : అతి పురాతన రంగనాథ స్వామి దేవాలయంలో బుధవారం రంగనాథ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వసంత పంచమీ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగా పద్మావతి అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు 108 కలశాలతో శత ఘటాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆడిటర్ గోసికొండ సుధాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రామాచార్యులు, ప్రధాన కార్యదర్శి చిలుపూర్ సురేష్, కోశాధికారి సుల్తానా సమ్మక్క, ఆలయ కమిటీ సభ్యులు మౌటం శ్రీనివాస్, రాగుల ప్రసాద్, కూరపాటి రోజా, కోలా కవిత, భాస్కర్, విక్కీ గడ్డం భాస్కర్, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను వినియోగించుకోండి

బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్

వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి : మండలంలోని మొట్లపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు 432వ బ్రాంచ్ ను ఏర్పాటు చేసినట్లు, గురువారం ఏర్పాటు చేయబోయే బ్యాంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ వై శోభ, ప్రభుదాస్, రీజనల్ మేనేజర్ వేమూరి సాయి కృష్ణ, సీనియర్ మేనేజర్ రాజు విచ్చేయుచున్నారని బ్యాంక్ మేనేజర్ దిలీప్ కుమార్ తెలిపారు. గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, మహిళా సంఘాలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు క్రాఫ్ లోన్స్, హౌసింగ్ లోన్స్ ఇస్తామని, వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తామన్నారు. గురువారం ఏర్పాటు చేయబోయే బ్యాంక్ ప్రారంభోత్సవానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు తరలి రావాలని, అందరూ ఆహ్వానితులేనని, బ్యాంక్ లో జీరో అకౌంట్ ఖాతాలు తీసుకోవచ్చన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ

వరంగల్ వాయిస్, నడికూడ : హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్క పల్లె గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం నర్సక్క పల్లె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేశ్, రైతు కమిటీ రాష్ట్ర చైర్మన్ మోర్తాల చందర్ రావు, ఉద్యమ కమిటీ రాష్ట్ర చైర్మన్ సోమిడి అంజన్ రావు లు సంయుక్తంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం నాగూర్ల శంకర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ మాట్లాడుతూ చత్రపతి శివాజీ ఆదర్శ పురుషుడని,ఆయన స్ఫూర్తి తో సమాజం ముందుకు పోవాలన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప ఆదర్శాలు కలిగిన నాయకుడని కొనియాడారు. చత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శాలను భావితరాలకు అందించడానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ మాట్లాడుతూ ఆరె కులం చత్రపతి శివాజీ స్ఫూర్తితో సమస్యల సాధనకు పోరాటం చేయాలన్నారు. ఆరె కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర రైతు కమిటీ చైర్మన్ మోర్తల చందర్ రావు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నర్సక్క పల్లిలో ఏర్పాటు చేసుకొని ఆవిష్కరించుకోవడం సంతోషమన్నారు. ఆర్ఎస్ సంక్షేమ సంఘం ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్ రావు మాట్లాడుతూ గతంలో పోరాటాల ద్వారా ఆరె కులస్తుల హక్కులు సాధించుకున్నామని, శివాజీ వారసులుగా ముందు ముందు ఐక్యతతో మరిన్ని పోరాటాలు చేసి ఆరె కుల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం పరకాల తాలూకా మొదటి సత్యాగ్రహి స్వాతంత్ర సమరయోధుడు సురావు చంద్రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, ఉపాధ్యక్షుడు కొల్లూరి కండే రావు, ముఖ్య సలహాదారులు పేర్వాల లింగమూర్తి, ఉపాధ్యక్షుడు వరికెల కిషన్ రావు, గ్రామ అధ్యక్షుడు నాగుర్ల సంతోష్, ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ఆరె కుల మహిళలు, కుల బంధువులు, స్థానిక జడ్పీటీసీ దీప దేవేందర్, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ సాంబశివారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ధర్మారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మొగుళ్లపల్లి ఎస్ఐ తీగల మాధవ్

వరంగల్ వాయిస్, మొగుళ్లపల్లి : మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ తీగల మాధవ్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఎవరైనా అపరిచితులు అనుమానాస్పదంగా కనబడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు, పసి పిల్లల అపహరణ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనుమానితులను నూతన టెక్నాలజీ సాఫ్ట్ వేర్ సహాయంతో తనిఖీ చేస్తున్నామని, పగలు, రాత్రి సమయాల్లో విస్తృతంగా పెట్రోలింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.

బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి

వరంగల్ వాయిస్, రఘునాథపల్లి : జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, పద్మశాలి జిల్లా నాయకుడు చింతకింది కృష్ణమూర్తి నేతను జనగామ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ నేత దాసు సురేష్ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం దిశగా పనిచేస్తానని, జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఏర్పాటు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తరతరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా కూడా బీసీలను పట్టించుకోవడం లేదని. బీసీల పట్ల వివక్షత చూపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన నియమానికి సహకరించిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జాతీయ నేత దాసు సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సేవా లాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక

వరంగల్ వాయిస్, జనగామ: జనగామ నియోజక వర్గంలో నిర్వహించాల్సిన సేవలాల్ జయంతి వేడుకలు రేపటి నుంచి 20 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అందులో బాగంగా జనగామలో జయంతి వేడుకలు 20న నిర్వహిస్తామని గిరిజన నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని ఉత్సవ కమిటీ నీ ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మూడు లక్ష్మణ్ నాయక్, అధ్యక్షురాలిగా వాంకుడుత్ అనిత, ప్రధాన కార్యదర్శిగా ధర్మభిక్షం, ఉపాధ్యకులుగా బుక్య చందు నాయక్, కోశాధికారిగా బానోత్ రవి నాయక్ లను ఎన్నుకున్నారు. అదే విధంగా కమిటీ సభ్యులుగా కొర్ర రాజేందర్, కాలురాం లకావత్ నరేష్, కిరణ్, రంగయ్య, శంకర్, వాసు నాయక్, హరిలాల్ నాయక్, లచ్చిరామ్ నాయక్, మిత్యా నాయక్, భిక్షపతి నాయక్, రఘు, హరిచంద్ నాయక్‌లు ఉన్నారు.

ఆర్టీఐ, హెచ్ఆర్సీ కమిషనర్లను వెంటనే నియమించాలి

వరంగల్ వాయిస్, ములుగు : భారత రాజ్యాంగం కల్పించిన పేద ప్రజల బ్రహ్మాస్త్రమైన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) రాష్ట్ర కమిషనర్ ను మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూడాల్సిన మానవ హక్కుల కమిషన్ హెచ్ఆర్సీలో కమిషనర్లను వెంటనే నియమించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ఆర్సీ) అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ములుగు మండల అధ్యక్షుడు బలుగూరి సంజీవయ్య అధ్యక్షతన రాష్ట్ర ఈసీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, జి.సంజీవ, ములుగు జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలం నుంచి రాష్ట్ర సమాచార హక్కు చట్టం శాఖలో కమిషనర్ లేక సెక్షన్ 19(3)ప్రకారం పరిష్కరించవలసిన సమస్యలు, దరఖాస్తులు ఎన్నో పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన, అధికార దుర్వినియోగాలు జరిగినప్పుడు ఏకైక పరిష్కార కేంద్రమైన హెచ్ఆర్సీలో కూడా కమిషనర్లను నియమించకపోవడం హక్కులను కాలరాయడమేనని అన్నారు. ప్రభుత్వ పాలన వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ, హెచ్ఆర్సీల ఆవశ్యకత ఎంతో ఉందని డాక్టర్ మొగుళ్ల భద్రయ్య స్పష్టం చేశారు. గత ప్రభుత్వ పాలన కాలంలో లోటుపాట్లను కప్పిపుచ్చడానికే ఈ రెండు శాఖలను నిర్వీర్యం చేశారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ రెండు శాఖలలో కమిషనర్లను నియమించాలని డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అవసరమైతే 33 జిల్లాల నుంచి జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తులను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. సమర్ధులైన రిటైర్డ్ జడ్జిలను ఈ రెండు శాఖలకు కమిషనర్లుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులతో పాటు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల కృష్ణ యాదవ్, ములుగు పట్టణ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి బలుగూరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో శంకర్ బాధ్యతల స్వీకరణ

వరంగల్ వాయిస్, పర్వతగిరి : వరంగల్ జిల్లా పర్వతగిరి ఎంపీడీవోగా ఎం.శంకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో సంతోష్ కుమార్ సూర్యాపేట జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఎంపీడీవోగా పనిచేసిన శంకర్ బదిలీపై వచ్చారు.

ఆయిల్ పామ్ సాగుకు మంచి భవిష్యత్తు

తెలంగాణ ప్రభుత్వం
ఉద్యాన శాఖ-మహబూబాబాద్ జిల్లా
టి.యస్. ఆయిల్‌ఫెడ్ వారి ఆధ్వర్యంలో

వరంగల్ వాయిస్, తొర్రూరు : మండలంలోని కంటాయపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో రైతు తుర్పటి చిన్న అంజయ్య ఆయిల్ పామ్ క్షేత్రంలో బుధవారం మండలంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న 138మంది రైతులు 1010ఎకరాల విస్తీర్ణం గల వారితో ఆయిల్ పామ్ సాగులో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు- మేలుకోలు గురించి రైతు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు ఆయిల్ పామ్ పంట ఆవశ్యకత, సాగులో తీసుకోవాల్సిన నీటి,ఎరువుల, పురుగుల నివారణ యజమాన్య పద్ధతులపై వివరించారు. చీడపీడల పట్ల, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించడం జరిగింది. మార్కెటింగ్, రవాణా విషయంలో కోత విషయంలో రైతులు ఆచరించాల్సిన విషయాలను తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ పంట సాగుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం తన తోట కోత దశలో ఉందని ఇప్పటివరకు 9టన్నుల వరకు మార్కెట్ చేశానని, పంట సాగు ఆశాజనకంగా ఉందని తెలిపారు. మరింత మంది రైతులు ఈ పంట వైపు మక్కువ చూపాలని కోరారు. జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేసే రైతులంతా ఒక అసోసియేషన్ గా ఏర్పడి ఫ్యాక్టరీ గాని ఇతర అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల్నారు. ఉద్యాన అధికారి రాకేష్ మాట్లాడుతూ బిందు సేద్య నిర్వహణ, మొదటి రెండు సంవత్సరాలు లేత తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట మంచి భవిష్యత్తు ఉందని, పంటకు చీడపీడలు, కోతుల బెడద లేదన్నారు. మంచి మార్కెటింగ్ ఉన్నటువంటి పంట కాబట్టి, రైతులంతా ఈ పంట వైపు మొగ్గు చూపాలని కోరారు. జైన్ డ్రిప్ ఇరిగేషన్ జోనల్ మేనేజర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ డ్రిప్ నిర్వహణ, ఎరువుల యాజమాన్యం పద్ధతులపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ కుమార్, అవినాష్, బిందు సేద్య ప్రతినిధులు ప్రసాద్ బాబు, అశోక్, అరీస్ కంపెనీ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలు సుష్మా స్వరాజ్

వరంగల్ వాయిస్, తొర్రూరు : కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ అగ్రనేత, తెలంగాణ చిన్నమ్మగా ప్రఖ్యాతిగాంచిన సుష్మా స్వరాజ్ జయంతి వేడుకలు బుధవారం తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అనతి కాలంలోనే అగ్రనేతగా ఎదిగిన సుష్మా స్వరాజ్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా, పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకురాలిగా సమర్థవంతంగా పని చేసి ప్రజల మన్ననలను పొందారని తెలిపారు. తెలంగాణ ప్రజలు చేసిన పోరాటానికి మద్దతు తెలిపి, పార్లమెంట్ లో తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసి, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై సివంగిలా పోరాటం చేసిన సుష్మా స్వరాజ్, గొప్ప పోరాట యోధురాలు అని కొనియాడారు. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందే విధంగా బీజేపీ ఎంపీలందరినీ ఒప్పించి తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసి తెలంగాణా చిన్నమ్మగా ప్రఖ్యాతిగాంచిన సుష్మా స్వరాజ్ స్ఫూర్తి తో బీజేపీ పటిష్టత కోసం కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మహబూబాబాద్ పార్లమెంటు ఇంచార్జి అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు కస్తూరి పులేందర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, కాగు నవీన్, సీహెచ్.విజయ్ కుమార్, తాటి జగదీష్, శివసాయి, నడిగడ్డ సందీప్, రాజకుమార్, సీహెచ్ శ్రీనివాస్, నాగేష్ నాయక్, హరీష్ పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా

క్యూట్ ఫొటోలతో కేక పెట్టిస్తుంది

అదితి రావు హైదరి.. చెలియాతో హీరోయిన్‌గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. ఆతర్వాత సమ్మోహనంతో సూపర్ హిట్ అందుకుంది. ఆతర్వాత వరుసగా చేసింది. ఈ చిన్నది. అదితి రావు హైదరి.. చెలియాతో హీరోయిన్‌గా టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ అందాల భామ. చూడ చక్కని రూపంతో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళ్‌లో పలు సినిమాల్లో నటించినప్పటికీ చెలియాతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది అదితి రావు హైదరి. ఆతర్వాత ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శకత్వం వహించిన సమ్మోహనంతో తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో సుధీర్ బాబు హీరోగా నటించాడు. తెలుగులో మొదటి సినిమా అయినా చక్కగా మాట్లాడి ప్రేక్షకులను ఆకట్టుకుంది అదితి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. ఈ చిన్నది. సమ్మోహనం సూపర్ హిట్ అవ్వడంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ క్యూ కట్టాయి. వరుసగా వరుణ్ తేజ్ తో అంతరిక్షం, నాని , సుధీర్ బాబు మల్టీస్టారర్ వి, శర్వానంద్, సిద్దార్థ్ మల్టీస్టారర్ మహాసముద్రంలాంటి లు చేసింది కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది అదితి రావు హైదరి. తమిళ్ లోనూ ఇప్పుడు ఈ చిన్నది పెద్దగా కనిపించడం లేదు’. అక్కడ హే సినామిక అనే లో నటించింది. ఈ లో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించాడు. అలాగే కాజల్ అగర్వాల్ మరో హీరోయిన్ గా నటించింది. ఇక సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్ గా అభిమానులతో టచ్ లో ఉంటుంది. సోషల్ మీడియాలో అదితి షేర్ చేసే ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది.

పాన్ ఇండియా రేంజ్‌లో

ఇస్మార్ట్ శంకర్ పార్ట్ 2

మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ పూరి కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్స్ సరసన నిలిచింది. అందుకే అప్పట్లోనే సీక్వెల్ ఉంటుందని ఎనౌన్స్ చేశారు. కాస్త ఆలస్యమైనా ఆడియన్స్ ముందుకు తీసుకువచ్చే పనిలో ఉంది పూరి టీమ్. డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ స్టార్ట్ అయిన రోజే మార్చి 8న రిలీజ్ చేస్తున్నట్టుగా ఎనౌన్స్ చేశారు మేకర్స్. అంటే సరిగ్గా ఇంకో 30 రోజుల్లో ఈ ఆడియన్స్ ముందుకు రావాలి. అది కూడా పాన్ ఇండియా రేంజ్‌లో. లైగర్‌తో నిరాశపరిచిన పూరి జగన్నాథ్ షార్ట్ గ్యాప్ తరువాత తన సూపర్ హిట్‌కు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు. రామ్ హీరోగా సూపర్ హిట్ ఇచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో పార్ట్ 2ను ప్లాన్ చేస్తున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయిన రోజే రిలీజ్ డేట్ కూడా లాక్ చేసిన పూరి. ఇప్పుడు అప్‌డేట్ విషయంలో మాత్రం సైలెంట్‌గా ఉన్నారు. లైగర్‌తో తొలిసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేసిన పూరి, ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయారు. దీంతో నెక్ట్స్ టార్గెట్ మిస్ కాకూడదని గట్టిగా ఫిక్స్ అయిన డాషింగ్ డైరెక్టర్... హిట్ ఫార్ములాకు సీక్వెల్‌ను పట్టాలెక్కించారు.

వెబ్ సిరీస్‌ల్లో నటిస్తున్న ప్రియమణి

ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. ప్రియమణి .. ఈ కేరళ కుట్టి తెలుగులో ఎన్నో ల్లో నటించి మెప్పించింది. .తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషలలో దాదాపు 20 పైగా ల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ప్రియమణి. పరుత్తివీరన్ లోని నటనకు 2006 లో జాతీయ ఉత్తమ నటి పురస్కారమును కూడా అందుకుంది ప్రియమణి. రావణ్ చిత్రం ద్వారా హిందీ చిత్రసీమ లోకి అడుగు పెట్టింది. ఇక తెలుగులో ఎవరే అతగాడు తో ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. దర్శక ధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన యమదొంగ తో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. నిజానికి జగపతి బాబు హీరోగా నటించిన పెళ్ళైన కొత్తలో అనే తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత ‘యమదొంగ’లో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి తెలుగు ప్రేక్షకుల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించుకుంది. అప్పటి వరకూ తెలుగింటి అమ్మాయిలా ఉన్న ప్రియ ద్రోణాతో గ్లామర్ డాల్ అవతారమెత్తింది. ఈ లో ఏకంగా బికినిలో కనిపించి షాక్ ఇచ్చింది. అప్పట్నుంచి మిత్రుడు, ప్రవరాఖ్యుడు, శంభో శివ శంభో, సాధ్యం, గోలీమార్, రగడ, రాజ్, రక్తచరిత్ర.. ఇలా చాలా చిత్రాల్లో నటించి మంచి ప్రశంసలు పొందింది.ఇక ఇప్పుడు పలు ల్లో కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ భామ. ఇప్పుడు వెబ్ సిరీస్ ల్లోనూ నటిస్తుంది. ఆహాలో టెలికాస్ట్ కానున్న భామాకలాపం సిరీస్ తో ప్రేక్షకులను అలరించనుంది ప్రియమణి. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

హనుమాన్ హీరోగా యష్?

ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై భారీ విజయాన్ని అందుకున్న సినిమా హనుమాన్.. ఎటువంటి అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసింది.. తేజ సజ్జా హీరోగా దర్శకుడు ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ సోషియో ఫాంటసీ సూపర్ హీరో చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతం చేసింది.. హనుమాన్ చిత్ర విజువల్స్ అబ్బురపరిచాయి. కేవలం రూ. 50 కోట్ల బడ్జెట్‌లో ఇంత క్వాలిటీ విజువల్స్ ఏమిటని జనాలు నోరెళ్లబెట్టారు.. వరల్డ్ వైడ్ రూ. 300 కోట్ల వసూళ్లు రాబట్టింది. కాగా హనుమాన్ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ఇప్పటికే ప్రకటించాడు. జై హనుమాన్ టైటిల్ తో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కనుంది.. అయితే ఈ సినిమాలో హనుమాన్ హీరో గా కథ మొత్తం ఉంటుందని డైరెక్టర్ చెప్పారు.. ఇక ఆ పాత్ర కోసం ఒక స్టార్ హీరోను దించుతున్నట్లు చెబుతున్నారు.. హనుమాన్‌లో ఫేస్ సరిగా రివీల్ చేయకపోయినప్పటికీ హనుమాన్ పాత్ర చేసింది రానా అని కథనాలు వెలువడ్డాయి. దీంతో జై హనుమాన్ హీరో రానా అని జనాలు ఫిక్స్ అయ్యారు. అయితే ఈ ప్రాజెక్ట్ హీరోగా యష్ ని తీసుకోవాలని అనుకుంటున్నారట, భారీ బడ్జెట్ మూవీ కావడంతో యష్‌ని లైన్లోకి తెస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.. కానీ ఈ వార్త మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది.

సీపీని కలిసిన గంట రవికుమార్

శాలువాతో ఘనంగా సన్మానం

వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా గంట రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వీరితోపాటు వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి హరి శంకర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

A SATVAM Product
Golden Oak
SCHOOL
Nursery to Grade X
వసంత పంచమి శుభాకాంక్షలు
సామూహిక అక్షరాభ్యాస
ADMIS

గోల్డెన్ ఓక్ విద్యార్థుల ప్రతిభ..

జనవరి నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కొత్తవాడకు చెందిన గోల్డెన్ ఓక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సోలార్ బేస్డ్ ట్రాఫిక్ లైట్ అను అంశంపై ఏడో తరగతి విద్యార్థి జే.లోహిత్ ఎగ్జిబిట్ ప్రదర్శించి ద్వితీయ శ్రేణిలో తన ప్రతిభను చాటారు. ఈ అంశానికి గైడ్ టీచర్ గా ఎస్.రమాదేవి వ్యవహరించారు. అదే విధంగా 8వ తరగతి విద్యార్థి ఎన్.రుతికేశ్ ఆటోమొటిక్ ఫైర్ ఎగ్జిఇంగ్ విషర్, ఎం.హాపి స్మార్ట్ గ్లాస్ ఫర్ బ్లైండ్ పెపోల్ అనే అంశాలపై ద్వితీయ శ్రేణిలో విజయం సాధించారు. దీనికి గైడ్ టీచర్ గా చిలుక ప్రశాంత వ్యవహరిచారు. ఈ మేరకు మంగళవారం రీజనల్ సైన్స్ సెంటర్, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి చేతుల మీదుగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట రవి కుమార్ విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన ప్రదర్శనలు నేటి కాలంలో ఎంతో ప్రాముఖ్యతను సంచరించుకున్నాయన్నారు. విద్యార్థులు భవిష్యత్ కాలానికి మార్గదర్శకులని మెచ్చుకున్నారు. విద్యార్థులకు గైడ్ టీచర్ గా వ్యవహరించిన వారికి ప్రోత్సాహక బహుమతిని అందించి ప్రోత్సహిచారు. విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని తెలియ జేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంట రవికుమార్ విద్యార్థులకు అవార్డులు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దయాసాగర్, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

భక్తి శ్రద్ధలతో పాల్గొన్న స్థానికులు, ప్రజా ప్రతినిధులు

వరంగల్ వాయిస్, కరీమాబాద్ : కరీమాబాద్ ప్రాంతంలో బొడ్రాయి పున:ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం వసంత పంచమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 10.58 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ అర్బన్ జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి, 39వ డివిజన్ కార్పొరేటర్ సిద్ధం రాజు, 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ-రవి విచ్చేసి ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బొడ్రాయి కమిటీ నిర్వాహకులు రాజేందర్, వగిలిశెట్టి అనిల్ కుమార్, నాగపురి సంజయ్ బాబు, పావురాల సంపత్ కుమార్, వంగరి కోటి, నాగపురి అశోక్, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, మాజీ కార్పొరేటర్ వసుంధర, అఖిల్, వెల్ది శివమూర్తి, పూజ అజయ్, రాజశేఖర్, గువాబ్ సందీప్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

సమ్మెకు సహకరించండి

ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

వరంగల్ వాయిస్, కాశిబుగ్గ : ఈనెల 16 న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో ఎన్ హెచ్ ఎంకు చెందిన అన్ని విభాగాల ఉద్యోగులు, సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్నట్లు ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్న ప్రకటించారు. ఈ మేరకు బుధవారం డీఎంహెచ్ ఓ డాక్టర్ రఘునాథస్వామికి వినతి పత్రం అందజేశారు. నేషనల్ హెల్త్ మిషన్ కు చెందిన సుమారు 17 వేల మంది పనిచేస్తున్నారు. వీరంతా వివిధ కేటగిరీల్లో పని చేస్తున్నప్పటికీ వారికి ఉద్యోగ భద్రత అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుడా డైరెక్ట్ గా రెగ్యులర్ చేశారని అదే రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్యులకు ఒక న్యాయం మాకు మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ మంజుల, నరసింహ, అశోక్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

వరంగల్ వాయిస్, హనుమకొండ : హనుమకొండ కిషన్ పుర వాగ్దేవి కళాశాలలోని సరస్వతి దేవి ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు నాగిళ్ల శరత్ కుమార్ శర్మ, మాఢభూషిణి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు నవరస సహిత అష్టోత్తర శత కలిశ అభిషేకం, ఉదయం 7.30 గంటల నుంచి అక్షరాభ్యాసం, కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సరస్వతి సహస్ర పుష్పార్చన జరిగింది. భక్తి శ్రద్ధలతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటా

నాలుగేళ్లుగా కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్ నిర్వహణ

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

వరంగల్ వాయిస్, హనుమకొండ : గత నాలుగేళ్లుగా వరంగల్ పశ్చిమ నియోజవర్గంలో కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తున్నామని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రకటించారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బుధవారం టోర్నీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..క్రీడాకారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను సైతం ఏర్పాటు చేశామన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం సైతం అందించామని వివరించారు. కాగా టోర్నీలో 26 జట్లు పాల్గొన్నాయి. 11 వ డివిజన్ 63వ డివిజన్ మధ్య మ్యాచ్‌ను దాస్యం వినయ్ భాస్కర్ టాస్ వేసి ప్రారంభించారు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

వరంగల్ వాయిస్, హనుమకొండ : హనుమకొండ హనుమాన్ నగర్ డబ్బాల వద్దనున్న శ్రీ దాసాంజనేయ స్వామి గుడి అవరణలో ఆలయ పరిరక్షణ సమితి అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆంజనేయ స్వామి వారి 21 అడుగుల విగ్రహానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ హాజరై ఆలయ పరిరక్షణ కమిటీ నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు, ఆలయ పరిరక్షణ కమిటీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN
DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com